వైఎస్ఆర్
కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 20 అక్టోబర్ 2025





## స్వగ్రామంలో ప్రజాదర్బార్

చిన్నమండెం అక్టోబర్ 19 ప్రభాతవార్త:



మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు... ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

## మంత్రిని కలిసిన వాటర్ షెడ్ చైర్మన్

రాయచోటి అక్టోబర్ 19 ప్రభాతవార్త



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని పదమటికోన బోడి రెడ్డి గారి పల్లె మంత్రి స్వగ్రామం నందు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన లక్కిరెడ్డిపల్లి మండలం, దిన్నెపాడు గ్రామం మాజీ ఎంపీటీసీ వాటర్ షెడ్ చైర్మన్ చిట్రాజు. సుబ్బరాజు మరియు దిన్నెపాడు మాజీ సర్పంచ్ రవిరాజు తెలుగుదేశం నాయకులు దిన్నెపాడు నీటి సంఘం చైర్మన్ మార్ల రామ్మోహన్ రెడ్డి తెలుగుదేశం బీసీ నాయకులు కాంట్రాక్టర్ సుబ్బరాజు.లు కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని వారు దుశ్యాలవతో ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలం నందు త్వరలోనే వైసీపీలో ఉండే ముఖ్య నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకోనన్నారని వారు తెలిపారు.

# కాలుష్య రహిత దీపావళి మనందరి బాధ్యత

కడప, అక్టోబర్ 19, ప్రభాతవార్త

భవిష్యత్తరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని, కాలుష్య రహిత ప్రకృతిని అందించాలంటే దీపావళి రోజున కొన్ని జాగ్రత్తలు, నియంత్రణలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీపావళి సందర్భంగా పటాకులు కాల్చడం వల్ల వాయు కాలుష్యం స్థాయి పెరుగుతోందన్న విషయాన్నీ ప్రతి ఒక్కరూ ఆలోచించి మనందరి బాధ్యతగా విధిగా కొన్ని విధానాలను, అనుసరించాలన్నారు.పర్యావరణహితమైన గ్రీన్ టపాసులనే వాడాలి. సాధ్యమైనంత వరకు ఎక్కువ పొగ, ఎక్కువ శబ్దం వచ్చేవాటికి దూరంగా ఉండాలి. వెలుగులు జిమ్మే మతాబులు, చిచ్చుబుడ్లను ఎంచుకోవాలి. అర్ధరాత్రి దాకా కాకుండా.. ..కొంత సమయానికే మనల్ని. మనం నియంత్రించుకోవాలి. టపాసులను బడ్జెట్ను సగానికి సగం కోత పెట్టుకుంటే పర్యావరణానికి మేలు చేసిన వారమవుతాం. మట్టి ప్రమిదలు, నువ్వుల నూనె దీపాలే శ్రేష్టం. అవే మంగళకరం, శుభప్రదం అని గమనించాలి.

### తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించాలి

టపాసులు కాల్చేటపుడు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి. దగ్గరుండి కాల్పించాలి. సిల్క్ లేదా పట్టు దుస్తులను..టపాసులను కాల్చేటపుడు వాడకూడదు. కాటన్ దుస్తులను మాత్రమే వాడాలి. ఇరుకు రోడ్లు, బాల్కనీల్లో కాకుండా, కాస్త విశాలమైన ప్రదేశాల్లో టపాసులు కాల్చుకోవాలి. టపాసులు కాల్చుకోవడం అయిపోయిన తరువాత,చేతులను,కాళ్లు, ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. ఇంట్లో శిశువులు, చిన్న పిల్లలు ఉంటే శబ్దాలు విని భయపడకుండా చూసుకోవాలి. శీతాకాలం, పైగా కాలుష్యంతో శ్వాస కోస సమస్యలొచ్చే ప్రమాదం ఉంది. అందుకే అందరూ విధిగా మాస్క్ లను ధరించాలి. అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే ఇంట్లో అత్యవసర వైద్య కిట్టును అందుబాటులో ఉంచుకోవాలి. అనంతరం వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఇంటి కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి. సౌకర్యం ఉన్నవారు ఇంట్లో గాలి నాణ్యతకోసం ఎయిర్ ప్యూరిఫైయర్ను ఉపయోగించండి. వాయు కాలుష్యం ఇంట్లోని గాలిపై కూడా ప్రభావం చూపుతుంది. దీపావళి సందర్భంగా అధిక స్థాయి కాలుష్యం కారణంగా శ్వాస తీసుకోవడంలో సమస్యలు తలెత్తుతాయి.పుష్కలంగా నీరు త్రాగాలి. కాలుష్యం ప్రభావం కనపించకుండా ఉండాలంటే రోగనిరోధక శక్తిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. పౌష్టికాహారాన్ని తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలి.



## తెలుగుదేశం సంస్థాగత ఎన్నికల ప్రక్రియ పూర్తి

### ముందున్నది ఇక స్థానిక ఎన్నికల సమరమే



నియోజకవర్గంలో టిడిపి సంస్థాగత సారధులతో జగన్మోహన్ రాజు

రాజంపేట, అక్టోబర్19 ప్రభాతవార్త

జంపేట నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ దాదాపు పూర్తయింది. సుండుపల్లె మండలం మినహా అన్ని మండలాలలో ఎన్నికల కమిటీలు ప్రశాంతంగా జరిగాయి. సుండుపల్లె మండలంలో రెండు వర్గాలుగా విడిపోయిన తెలుగు తమ్ముళ్లు తమ కంటే తమకు కావాలంటూ పార్టీ కీలక పదవులు ఆశిస్తున్నారు. దీంతో ఈ మండలంలో పార్టీ కీలక పదవులకు ఐవిఆర్ఎస్ వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజంపేట మండలంలో ఒక దశలో ఇదే స్థాయికి కమిటీల ఎన్నిక దారి తీసినా జగన్మోహన్ రాజు పోటీపడుతున్న సామాజిక వర్గ నేతలతో సంప్రదింపులు జరిపి పోటీ పడకుండా ఏకగ్రీవం చేశారు. గతంలో ఈ స్థాయిలో ఎప్పుడు పార్టీ పదవుల కోసం పోటీ జరిగిన దాఖలాలు లేవు. కాదంటే ఈదఫా పార్టీ అధికారంలో ఉండడం పదవులు ఆశిస్తున్న నేతలు ఎక్కువ కావడం పోటీకి దారి తీసేందుకు కారణమైంది. అయితే ముందున్నవి స్థానిక సంస్థల ఎన్నికలు నేతల పనితీరుకు సవాల్ గా మారనుంది. వైసిపి హయాంలో జరిగిన స్థానిక ఎన్నికల ప్రక్రియలాగా జరుగుతుందనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి పదవులకు కూడా భారీగా డిమాండ్ ఉండే అవకాశం కనిపిస్తుంది. అభ్యర్థుల ఎంపిక కూడా నాయకత్వానికి సవాల్‌గా మారింది. హాయ్ పన్నీరుకంలో వివిధ మండలా పార్టీ కమిటీల సాధువుల వివరాలు ఇలావున్నాయి.

### సంస్థాగత సారధులు వీరే

రాజంపేట టౌన్ టిడిపి మండల అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు క్లస్టర్ ఇంచార్జ్ లు కొల్లి రెడ్డయ్య నాయుడు, లింగాల శ్రీను,రాజంపేట రూరల్ టిడిపి అధ్యక్షుడు మేడికొండు రవి నాయుడు, క్లస్టర్ ఇన్చార్జి దగ్గుపాటి వెంకటేశ్వర్లనాయుడు కోక్లస్టర్ గా కామినేని సతీష్‌లు మిగతా 3వ పేజిలో

# అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణంపై విధాన ప్రకటన ఎప్పుడు?

### ప్రాజెక్టు వెలవెల చెయ్యేరు నది కళకళ... ఈ సీజన్లో అత్యధికంగా 11 వేల క్యూసెక్కులు వరద



పించా ప్రాజెక్టు నుంచి పరవళ్ళు తొక్కుతున్న జలం



వెలవెల పోతున్న అన్నమయ్య ప్రాజెక్టు

రాజంపేట, అక్టోబర్19 ప్రభాతవార్త

రోజురోజుకు అన్నమయ్య ప్రాజెక్టుపై రైతుల ఆశలు సన్నగిస్తున్నాయి. ఈ ఎడాది ఖరీఫ్ సీజన్ ముగిసి రబీసీజన్ ప్రారంభమైనా అన్నమయ్య ప్రాజెక్టుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి తీపి కబురు లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత నెలలో రాజంపేట పర్యటనలో అన్నమయ్య ప్రాజెక్టును పూర్తిచేసేది కూటమి ప్రభుత్వమేనని చెప్పినా,పార్టీ క్యాడర్ సమావేశంలో మాత్రం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి వైబులిటీ లేదన్న వ్యాఖ్యలు జనాన్ని గందరగోళంలో పడేశాయి. అన్నమయ్య ప్రాజెక్ట్ పునర్ నిర్మాణం కోసం రాష్ట్రప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ మధ్యంతర నివేదిక అందజేసినా ఇంతవరకు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన ఎలాంటి సమాచారం జిల్లా జలవలనురుల శాఖ అధికారులకు లేదు. కమిటీ సిఫార్సుల మేరకు ప్రాజెక్టులో చేపట్టాల్సిన కొన్ని పనులు ప్రారంభించేందుకు కూడా ఇంకా గ్రీన్ సిగ్నల్ లభించలేదు. పనులు ప్రారంభించేందుకు అటు అధికారులకు కానీ పాత గుత్తేదారుకు కానీ అనుమతి లభించలేదు. గుత్తేదారు పునర్ నిర్మాణం పనుల నుంచి తప్పుకుంటారనే సమాచారం కూడా వినిపిస్తోంది. ఎందుకంటే అధికారుల కోరిక మేరకు పనులు చేపట్టేందుకు మరలా ప్రభుత్వం నుంచి గుత్తేదారు అనుమతిని కోరుతున్నారు. ఎందుకంటే కోట్ల రూపాయలు విలువైన పనులు చేపట్టేందుకు అనుమతి లేకుండా ఎలా చేయగలనని అధికారులను ప్రశ్నించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అన్నమయ్య ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం ఎలాంటి విధానాన్ని నిర్ణయం ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో ఈ సీజన్లోనే అత్యధికంగా ఆదివారం 10,853 కేసెక్కుల వరదనీరు పింఛ ప్రాజెక్టు నుంచి విడుదల చేశారు. దీంతో చెయ్యరు నది కళకళలాడుతోంది. అన్నమయ్య ప్రాజెక్టు మాత్రం కళా విహీనంగా కనిపిస్తోంది. ప్రాజెక్టును చూస్తే రైతుల గుండె తరుక్కుపోతుంది. ఈ కార్తిక మాసంలో భక్తులకు నదిలో నీటి ప్రవాహం సంతోషాన్నిస్తోంది. మరో వైపు లోతట్టు ప్రాంత రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. ఆయకట్టు రైతులే ప్రాజెక్టులో నీటి నిల్వ లేక లబోదిబోమంటున్నారు. చంద్రబాబు సర్కార్ ఎప్పుడు అన్నమయ్య ప్రాజెక్ట్ పునర్ నిర్మాణం విషయంలో తీపి కబురు అందిస్తారో అని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.

## 32 మందికి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

మదనపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మదనపల్లి నియోజకవర్గంలో దాదాపు కోటి రూపాయల వరకు 32 మంది బాధితుల నివాసానికి నేరుగా వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కులను ఎం షాజహాన్ బాషా పంపిణీ చేశారు. ఆదివారం బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గోడ నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

మదనపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



నేడు మదనపల్లి పట్టణం తాలూకా పోలీస్ స్టేషన్ నుండి అమ్మినేని వీధిలోకి వెళ్లే మార్గాన్ని పోలీస్ శాఖ వారు గోడ నిర్మాణం చేపట్టారు ప్రజలకు గత కొన్ని సంవత్సరాల నుండి ఈ రహదారి అందుబాటులో ఉంది ప్రజలకు మాకు ఎంతో సౌకర్యంగా ఉందని మాకు ఇప్పుడు గోడ నిర్మాణం చేపట్టి ఇబ్బంది కలుగజేసారని ఎమ్మెల్యేకి ఈరోజు ఉదయం తెలియజేశారు తక్షణమే అక్కడికి వెళ్లి పరిశీలించి ఎస్పీ గారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అమ్మినేని వీధి ప్రజలకు హామీ ఇచ్చిన మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## దీపావళి పండుగ రాష్ట్ర ప్రజలకు వెలుగులు నింపాలి

రాయచోటి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలకు మంత్రి ఆదివారం తన పార్టీ కార్యాలయంలో దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనిలోని మూర్ఖత్వాన్ని తొలగించుకుని జ్ఞాన దీపాలను వెలుగించుకోవాలనే తాత్వికతను దీపావళి పండుత నమకు అందిస్తుందని ఆయన ఒక సందేశంలో తెలిపారు. రజీవితమంటేనే చీకటి వెలుగుల సమాహారమని, దేపావళి నేర్పే పాఠం ఇదేనన్నారు. ప్రతి ఇంటి ఆనంద దీపాలు వెలగాని వెలుగులపండు తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని మంత్రి మండిపల్లి శుభాకాంక్షలు తెలిపారు.

## క్షత్రియుల సంక్షేమానికి నిరంతరం అందుబాటులో ఉంటా

### కార్తీకమాసంలో క్షత్రియ వనభోజనాలు

### రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ రాజు

రాజంపేట, అక్టోబర్19 ప్రభాతవార్త



క్షత్రియుల సంక్షేమానికి నిరంతరం అందుబాటులో ఉంటానని, రానున్న కార్తిక మాసంలో చెయ్యరు నదిపరివాహక గ్రామమైన గుండ్లూరులో పెద్ద ఎత్తున క్షత్రియ వనభోజన కార్యక్రమం చేపట్టాలని చూస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు అన్నారు. ఆదివారం స్థానిక శాన్వి ఇంటర్నేషనల్ హైస్కూల్లో ఆంధ్రప్రదేశ్ ది క్షత్రియ ఫెడరేషన్ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా చమర్తి పాల్గొన్నారు.త్వరలోనే క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనానికి ఆతిథ్యం ఇస్తామని పేర్కొన్నారు.రాష్ట్రస్థాయిలో క్షత్రియుల ఎదుగుదలకు రాజకీయాల్లో మరియు ఆర్థికంగా బలపడుతూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ కలసికట్టుగా నిలబడి రాష్ట్రస్థాయిలో మన హక్కులను సాధించుకోవాలన్నారు.అలాగే ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో కోస్తా జిల్లాల్లో క్షత్రియ సోదరులు ప్రతి ఏటా కార్తీక వనభోజనాన్ని ఏర్పాటు చేసుకుంటారని ,అలాగే మనం రాయలసీమ జిల్లాల్లో ఈ సంవత్సరం రాజంపేట నియోజకవర్గం నందలూరు చెయ్యరు నది పక్కన వెలసిన శివాలయం దగ్గర ఈ సంవత్సరం కార్తీక మాసంలో క్షత్రియ వనభోజనం ఘనంగా నిర్వహించాలనుకుంటున్నాం అన్నారు. క్షత్రియ సోదర సోదరీమణులు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పిల్లలు అందరూ కలసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ క్షత్రియ ఫెడరేషన్ చైర్మన్ సిహెచ్ వెంకటపతి రాజు, జనరల్ సెక్రటరీ డి.ఎస్.ఎన్ రాజు, అడ్వైజరి బోర్డు మెంబర్ జగన్నాథ రాజు, రామకృష్ణంరాజు, ఏపీ బిజెపి మహిళ మోర్చా అధ్యక్షురాలు నిషిత రాజు, ఫెడరేషన్ వైస్ చైర్మన్ శరత్ రాజు, రాయలసీమ క్షత్రియ వికాస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు, సెక్రటరీ కోనేటి రవిరాజు సుబ్బరామరాజు, క్షత్రియ సోదరులు, మహిళా మణులు పాల్గొన్నారు.అనంతరం ఆయనను క్షత్రియ ఫెడరేషన్ సభ్యులు చమర్తిని దృశ్యాలువతో సన్మానించారు.

## పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

### - వారు చేసిన త్యాగాలు, సేవలే పోలీసు శాఖను ఉన్నత స్థానంలో నిలిపాయి

### - అదనపు ఎస్పీ (పరిపాలన) ప్రకాష్‌బాబు

కడప, అక్టోబరు 19, ప్రభాతవార్త:

విధి నిర్వహణలో, అసాంఘిక శక్తుల చేతిలో మృతి చెందిన పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు అన్నారు. అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నేపథ్యంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు ఆదివారం సమావేశమయ్యారు. ప్రభుత్వం పరంగా అందాల్సిన సౌకర్యాలు (బెనిఫిట్స్), కుటుంబ స్థితిగతులు, బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదనపు ఎస్పీ మాట్లాడుతూ మృతి చెందిన పోలీసు కుటుంబాల సమస్యలను తెలుసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కుటుంబ యోగ క్షేమాలు అడిగి అమరవీరుల పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సిబ్బంది సంక్షేమం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, పోలీసు శాఖ ఎల్లప్పుడు సహాయ సహకారం అందిస్తున్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, ఏఆర్‌డీఎస్పీ నాగేశ్వరరావు, డీపీవో ఏవో వెంకట రమణ, సూపరింటెండెంట్ సురేష్, ఆర్‌ఐలు శివరాముడు, శ్రీశైలరెడ్డి, టైటస్ సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, విధి నిర్వహణలో మరణించిన సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## రోలర్ స్కేటింగ్ లో రాష్ట్రస్థాయికి అర్హత సాధించిన ఎంపీడీవో బిడ్డలు

పెనగలూరు అక్టోబరు 19 ప్రభాతవార్త



మండలలో ఎంపీడీవోగా పని చేస్తున్న సగిలి విజయరావు బిడ్డలు ఎస్ రావణ, ఎస్ సంఘమిత్ర రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. రాజంపేట పట్టణం రెయిన్బో పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న వీరిరువురు శనివారం కడప మున్సిపల్ పాఠ శాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యారు ఒకటో తరగతి చదువుతున్న సగిలి రావణ రింక్ రేస్ 1 , 2 విభాగాలలో గోల్డ్ మెడలు సాధించాడు. ఏడో తరగతి చదువుతున్న సగిలి సంఘమిత్ర రజిత పథకం సాధించారు కాకినాడలో జరగబోవు రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో వీరు పాల్గొన బోతున్నట్లు ఆయన తెలిపారు. రాజంపేటలోని వికె స్కేటింగ్ అకాడమీలో రోలర్ స్కేటింగ్ లో శిక్షణ పొందినట్లు ఈ సందర్భంగా ఎంపీడీవో విజయరావు తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

దువ్వూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన దువ్వూరులో ఎమ్మెల్యే సొంత నిధులతో నిర్మించిన బస్ షెల్టర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ దువ్వూరులో గత 20 సంవత్సరాలుగా ప్రయాణికుల కొరకు బస్టాండ్ కానీ, బస్ షెల్టర్ గాని లేదని తమకు ఆ సౌకర్యం కల్పించాలని దువ్వూరులోని ప్రజలు, నాయకులు కోరినట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా సొంత నిధులతో బస్ షెల్టర్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా తాను బస్ షెల్టర్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అయితే ఇటీవల మాజీ శాసనసభ్యుడు తనపై విమర్శలు చేశాడని వాటిని కొట్టిపారేశారు. అభివృద్ధి ఎక్కువగా జరుగుతుందన్నారు. మండలంలోని కస్తూరిబా పాఠశాలలో కోటి 60లక్షల రూపాయలతో తరగతి గదులు నిర్మిస్తున్నామని అలాగే సుమారు 10 స్మశానాల అభివృద్ధికి నిధులు కేటాయించామన్నారు. ఒక్కొక్క స్మశానానికి 20 లక్షల రూపాయలతో అక్కడే కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఒక్కడు చెబితే తాను అభివృద్ధి చేయనని, గెలిపించిన ప్రజలు అడిగే వాటిని తప్పక నెరవేర్చి అభివృద్ధి చెపడుతామన్నారు. తనకు ఎవరైనా కలవాలి అనుకుంటే ముందుగా మండల స్థాయి నాయకులను కలవాలని వారు పనిచేయకపోతే తన వద్దకు రావాలని తెలిపారు. దువ్వూరు ప్రజల చిరకాల వాంచ అయిన బస్సు షెల్టర్ నిర్మించామని దానిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టౌన్ ఇన్చార్జి పాపినేని రాంబాబు, సొసైటీ చైర్మన్ పోలు రామ్మోహన్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు కోనేటి హరినాథ్, ఏఈ లు సుబ్రహ్మణ్యం, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రక్షణ కల్పించాలని వినతి,

**సుండుపల్లె, అక్టోబర్ 19,ప్రభాతవార్త :**



ప్రేమించి పెళ్లి చేసుకున్న ప్రేమ జంట పెద్దల నుండి రక్షణ కోరుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీని ఆశ్రయించారు. బాధితులు రాకేష్ సుండుపల్లి మండలం నవ్యశ్రీ చంద్రగిరి నియోజకవర్గం వివరాల ప్రకారం, ఇద్దరూ బీటెక్ చదివేటప్పుడు ప్రేమలో పడినట్లు తెలిపారు. బీటెక్ పూర్తయిన తర్వాత ఇద్దరూ బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. మేమిద్దరం కలిసి పెళ్లి చేసుకోవాలని ఇరు కుటుంబాలను చెప్పినప్పటికీ, కుల భేదాల కారణంగా వారు ఒప్పుకోలేదు. దీంతో రామాపురం మండలం హసనాపురం గ్రామంలోని టెంపుల్‌లో మేమిద్దరం వివాహం చేసుకున్నామని రాకేష్ నవ్యశ్రీ తెలిపారు. ఇరు కుటుంబాల నుండి రక్షణ కోసం జిల్లా ఎస్పీ ఆశ్రయించినట్లు తెలిపారు.

## అగ్నిమాపక పరికరాలను స్టాల్ దగ్గర ఉంచండి

**సుండుపల్లి, అక్టోబర్ 19,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని దీపావళి పండుగ సందర్భంగా ప్రజల భద్రత కోసం జిల్లా ఎస్పీ ధీరజ్ ఆదేశాలు మేరకు క్రాకర్ షాపులు గోడౌన్లలో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయడం అగ్నిమాపక పరికరాలు తప్పనిసరి ఉంచడం స్టాక్ రిజిస్టర్ మరియు సరైన పార్కింగ్ ఏర్పాటు చేయడం ఆదేశించారు. పండుగ రద్దీ వల్ల ట్రాఫిక్ తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, భద్రతా నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లలు బాణసంచాలు కాల్చేటప్పుడు పెద్దలు పర్యవేక్షించాలని ఎస్సై శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## మాసిమబాబు, సోహేల్ అహ్మద్‌లకు సన్మానం



**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**

మాజీ టీటీడీ సభ్యులు మాసిమ బాబు, వైసిపి నాయకులు డాక్టర్ సోహెల్ అహమ్మద్ లు పార్టీ కోసం నిరంతరం పనిచేశారని, ప్రజా సమస్యల కోసం పోరాడారని వైఎస్ఆర్సిపి కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి కొనియాడారు. ఆదివారం కడప వైయస్సార్ ఆడిటోరియంలో ఎస్ఈసి మెంబర్లగా నియమించబడిన మాజీ టీటీడీ సభ్యులు మాసిమ బాబు, డాక్టర్ సోయల్ అహమ్మద్ లను బేడ బుడగ జంగం జిల్లా నాయకులు, వైఎస్ఆర్సిపి కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్న వెంకటయ్య, చెంద్రశేఖర్, పెద్దన్న, ఓబులేసు, కళ్యాణ్ పాల్గొన్నారు.

## అనాధలకు భోజనం పంపిణీ



**కలసపాడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

మండలంలోని అనాధాశ్రమానికి 1992-93 10వ తరగతి బ్యాచ్ ఆదివారం అనాధాశ్రమానికి భోజనం పంపిణీ చేశారు. అన్నదాతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్. వెంకటరామయ్య, ప్రవీణ్, టీచర్ మోలాలి తిరుపాల్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి కుసుమ కుమారి మృతి

**రామసముద్రం అక్టోబర్ 19ప్రభాతవార్త**



గుండెపోటుతో రామసముద్రం ఎంపీపీ కుసుమ కుమారి ఆదివారం మృతి చెందారు.గత రెండు రోజుల క్రితం ఈమె అనారోగ్యం బాధపడుతూ బెంగళూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆదివారం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి సహకారంతో ఎంపిపిగా బాధ్యతలు చేపట్టిన ఈమె తన బాధ్యతల పట్ల ఎంతో శ్రద్ధ చూపేవారని,ఈమె మృతి పార్టీకి తీరని లోటని మదనపల్లె నియోజకవర్గ వైసిపి కన్వీనర్ నిసార్ అహ్మద్, మండల వైసిపి నేతలు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా ఈమె దహనక్రియలు సోమవారం రామసముద్రంలో నిర్వహించనున్నట్లు మృతురాలి కుటుంబీకులు తెలిపారు.

## డిఏ ప్రకటనపై ఉద్యోగ సంఘాల నాయకుల హర్షం

**పీలేరు అక్టోబర్ 19 ప్రభాతవార్త:**





రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒక డిఏ ప్రకటించ్నడ పట్ల అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పచ్చార్ల సుధాకర్, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు రెడ్డి రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ తాటిపర్తి గంగాధర్ ఆదివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేకున్నా ఉద్యోగుల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిఏ ప్రకటించడం సంతోషకరమని తెలిపారు. అదేవిధంగా డిఏ బకాయిలను కూడా విడుదల చేస్తామని చెప్పడం చాలా సంతోషదాయకమని తెలియజేశారు. మిగిలిన ఉద్యోగుల సమస్యలైన హెల్త్ కార్డులు, ప్రసూతి సెలవు, సరెండర్ లీవు, 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పడం హర్షనీయమని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగ సంఘాలను కనీసం దగ్గరికి కూడా రానీయ కుండా వ్యవహరించిందని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జర పడం శుభ పరిణామమని అభిప్రాయపడ్డారు. ఉద్యోగులకు ఇంకా రావాల్సిన మూడు డిఏలను త్వరగా ఇవ్వాలని, పిఆర్సి కమిటీని వెంటనే నియమించి నివేదిక వచ్చేలోపు మధ్యంతర భృతిని ప్రకటించాలని తాము కోరామని తెలియజేశారు. అదే విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కూడా ముఖ్యమంత్రిని కోరినట్లు చెప్పారు.

## భూ తగాదా విషయంలో వ్యక్తిపై ఫిర్యాదు..

**ముద్దనూరు, అక్టోబర్ 19, ప్రభాత వార్త:**

మండల పరిధిలోని ఉప్పలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న ఓ భూమి తగాదా విషయంలో అదే గ్రామానికి చెందిన సిద్దు గారి విశ్వనాథ రెడ్డి పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం అదే గ్రామానికి చెందిన ప్రస్తుతం పులివెందుల పట్టణంలో నివాసం ఉంటున్న భూమిరెడ్డి వెం కటరామిరెడ్డి ఫిర్యాదు చేయడంతో ఏఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## మేనేజ్‌మెంట్ విద్యార్థుల మేళా



**కడప అక్టోబర్ 19, ప్రభాతవార్త**

కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ విద్యార్థుల మేళా మీట్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ లీతీతి కళాశాలల నుండి మొత్తం 104 మంది విద్యార్థులు పాల్గొన్నారు. యంగ్ మేనేజర్, హెచ్ఆర్ గేమ్స్, మార్కెటింగ్ ఈవెంట్స్, ఫైనాన్స్ పోటీలు, వంటి విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కె ఎస్ ఆర్ ఎం కాలేజ్. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ " ఎక్సెల్సియర్ " ఎల్లపుడూ ఉన్నతమైన స్థానం అనే భావం, విద్యార్థులందరూ సొసైటీ నీ మరింత ఎక్సెల్సియో చేయాలి అని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఎంబీఏ విద్యార్థులు వారి సమయస్ఫూర్తి తో మరియు మేధస్సు వల్ల ఈ సొసైటీ మరింత ఎక్సెల్షియర్ చేయాలని భావిస్తూ మరియు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల ద్వారా మేనేజ్‌మెంట్ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, వ్యాపార దృక్పథం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కె ఎస్ ఆర్ ఎం కరస్పాండెంట్ అండ్ ట్రెజరీ శ్రీమతి కందుల రాజేశ్వరి, కందుల విద్యా సంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి నాగేశ్వర ప్రసాద్ , ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎన్. సుహాసిని , ఎక్సెల్సియర్ కన్వీనర్ డాక్టర్ నాగమణి మరియు అధ్యాపకులు పాల్గొనీ విద్యార్థులను అభినందిస్తూ, మేనేజ్‌మెంట్ విద్యార్థులలో నాయకత్వ నైపుణ్యాలు, వ్యాపార దృక్పథం పెంపొందించే వేదికగా ఈ కార్యక్రమం నిలిచిందని పేర్కొన్నారు, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో విభాగ అధ్యాపకులు, విద్యార్థి సమన్వయకర్తలు ప్రత్యేకంగా కృషి చేశారు.



## జాగ్రత్తలు పాటించాలి

**కడప, అక్టోబరు 19, ప్రభాతవార్త:**



దీపావళి సందర్భంగా చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సబ్ డివిజనల్ఆఫీసర్ ఎ.వెంకటేశ్వర్లు తెలిపారు. పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలన్నారు. ఇళ్లలో, రోడ్ల మధ్యలో లేదా వాహనాలు సమీపంలో టపాసులు కాల్చరాదన్నారు. సింథటిక్ బట్టలు కాకుండా పత్తి లేదా చల్లని వస్త్రాలు దరించాలన్నారు. టపాసల కాల్చిన తరవాత మిగిలిన అవశేషాలను వెంటనే తాకరాదని నీటితో చల్లార్చిన తరువాత తొలగించాలన్నారు. వృద్దులు, చిన్న పిల్లలు, గర్భిణీలు, పెంపుడు జంతువులు సురక్షిత దూరంలో ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెంటనే 112 అత్యవసర నంబరుకు సమాచారం చేరవేయాలని పేర్కొన్నారు. దీపావళి పండగను సురక్షితంగా సంతోషంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు.

## నియోజకవర్గ అభివృద్ధి నాకు లక్ష్యం



**మైదుకూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

మైదుకూరు మున్సిపాలిటీలో 8 కోట్ల రూపాయలు తో వర్కులకు టెండర్లు పిలవడం జరిగింది. ఇంకా 2 కోట్ల రూపాయలు రావాల్సి కూడా ఉన్నాయి ఈ 10 కోట్ల రూపాయలు పట్టణంలోని అవసరమైన చోట సిమెంట్ కాంక్రీట్ రోడ్డు వర్కులు మొదలుపెట్టి క్వాలిటీతో చేయడానికి గతంలో జరిగిన విషయాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యత లో ఎక్కడ రాజీ కాకుండా పనులు మొదలు పెట్టి చేయడానికి ఈరోజు పట్టణంలోని వనిపెట్ట రోడ్డు విజయనగరం కాలనీలో మొదలుపెట్టాం పట్టణంలో ఇతర చోట కూడా మొదలు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛస్ స్వర్ణాంధ్ర ప్రోగ్రాం లో మొట్టమొదటిసారిగా కడప జిల్లా మైదుకూరు పట్టణానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మైదుకూరు నియోజకవర్గం పట్టణ మున్సిపాలిటీలో 250 కోట్ల రూపాయలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ హామీలో భాగంగా ఇంటింటికి డ్రింకింగ్ వాటర్ కు 99 కోట్ల రూపాయలు మున్సిపాలిటీ రోడ్లు, డ్రైనేజీ, తదితర వాటికి 120 కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి ప్రపోజల్స్ కూడా ఉన్నాయి. వాటిపై నిధులు రావాల్సి ఉంది నా ధ్యేయం నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిపై నిత్యం పోరాటం చేస్తూ అభివృద్ధి వైపు ఆలోచనలు చేస్తూ నిధులపై పోరాటం చేస్తూ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ మరియు పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు,మాజీ ఎంపీపీ ధనపాల.జగన్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎన్ శ్రీనివాసులు, ఆర్.శ్రీనివాసులు, ఆకుల.క్రిష్ణయ్య,ఆర్.శ్రీనివాసులు,యాపారాల.చిన్న, కోన. సుబ్బారావు, మాదం. రమణ, ధనపాల. యుగంధర్, వెంకటసుబ్బయ్య, జాండ్లవరం రమేష్ నాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాత మృతుడికి అర్థవంతమైన వీడ్కోలు

**జమ్మలమడుగు, అక్టోబరు 19, ప్రభాతవార్త:**



జమ్మలమడుగులోని ప్రభుత్వ ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగాఅంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎ వరూ ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుసేన్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించి సోమవారం ఉదయం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్ర దాయం ప్రకారం అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్‌రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుసేన్, సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్‌బాబు, సురేష్, ప్రసన్న, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్దులకు సహాయం చేయదలచిన దాతలు ఎవరైనా ఉంటే 8297253484, 9182244150 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## డీఎస్పీచే ముందస్తు దీపావళి పూజలు



బహుమతులు ప్రధానం చేస్తున్న డి.ఎస్.పి

**నిమ్మనపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త**

నిమ్మనపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై తిప్పేస్వామి అభ్యర్థన మేరకు డిఎస్పి మహేంద్ర దీపావళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా దీపావళి ముందస్తు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రజలే దేవుళ్ళని డిఎస్పి తెలిపారు. ఉపాధ్యాయులకు పలువురు ప్రజలకు స్వీట్లు పంచిపెట్టి బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ ఎస్సై తిప్పేస్వామి ట్రైనింగ్ ఎస్సై శ్రీ ప్రియా, పోలీసులు రమణ శివ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులలో విలువలు పెంపొందించడమే లక్ష్యం

**బద్వేల్ అర్బన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త :**



విద్యార్థులలో విలువలు పెంపొందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శెట్టెం చెన్నయ్య అన్నారు. ఆదివారం బద్వేల్ గౌతం జూనియర్ కళాశాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్)బద్వేల్ రీజియన్ సమావేశం జిల్లా అధ్యక్షులు శెట్టెం చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ ఆపస్ ఉపాధ్యాయ సమస్యలతో పాటు, పిల్లలలో జాతీయ భావం, నైతిక విలువలు పెంపొందిచడం, దేశభక్తి నిర్మాణం చేయడం ద్వారా విద్యార్థులలో ఉత్తమ భావి భారత పౌరులుగా రూపొందించేందుకు నిరంతరం పనిచేస్తుంది అని, ఇలాంటి సంస్థలో పనిచేయడం గర్వంగా ఉంటుంది అని అయన తెలియజేసారు.అలాగే ప్రభుత్వము అనేక బకాయిలు ఉంటే కేవలం ఒక డిఎతో సరిపెట్టడం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు, రావలసిన బకాయిల కోసం ఐర్, పి.ర్.సి,సరెండదర్ లీవ్స్ ఎన్క్యాష్మెంట్, ఇ.హెచ్.యస్, సిపిఎస్ వారికి చెల్లించాల్సిన డి.ఏ నగదు బకాయిలు తదితర అంశాలపై రాబోయే రోజులలో ఉద్యమించక తప్పని పరిస్థితి ఏర్పడుతున్నదని,దీనిని గమనించి ప్రభుత్వం త్వరితగతిన ఈ అంశాల పరిష్కరించేందుకు కృషి చేయాలని అయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం బద్వేల్,గోపవరం, అట్లూరు,బి కోడూరు మండలాలకు నూతన మండల కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తెలుగుదేశం సంస్థాగత ఎన్నికల ప్రక్రియ పూర్తి

మొదటిపేజీ తరువాయి

ఎన్నికయ్యారు. నందలూరు మండల టిడిపి అధ్యక్షుడిగా జంగం శెట్టి సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, కో క్లస్టర్ చుక్క యానాది ఎన్నికయ్యారు. ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షునిగా గజ్జల నరసింహారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ఈశ్వరయ్య ,కో క్లస్టర్ సుబ్బరాయుడు,వీరబల్లి టిడిపి మండల అధ్యక్షునిగా ముద్దులూరు భానుగోపాల్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ పోరుమామిళ్ల చలపతి, కో క్లస్టర్ నేతి రమేష్ బాబు ఎన్నికయ్యారు.సిద్దవటం మండల టిడిపి అధ్యక్షునిగా రాజశేఖర్ యాదవ్, క్లస్టర్ ఇన్చార్జిలు రాజశేఖర్ నాయుడు , శివ శంకర్ రెడ్డి ఎన్నికయ్యారు.సుండుపల్లె మండల టిడిపి అధ్యక్షుడిగా త్రిముఖ పోటీ ఏర్పడింది. పార్టీ అధ్యక్షునికోసం కల్లె రెడ్డప్ప, మాలేపాటి శివరామనాయుడు, చప్పిడి రమేష్ నాయుడు పోటీ పడుతున్నారు. క్లస్టర్ ఇన్చార్జి మోహన్ బాబు నాయుడు, కో క్లస్టర్ ఎల్వి రమణ ఎన్నికయ్యారు.అనంతరం రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రెడ్డి, రాజంపేట అబ్జర్వర్ చిట్టిబాబుమాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ఐదు మండలాలు ఏకగ్రీవం కాగా సుండుపల్లి మండల టిడిపి అధ్యక్షులుగా ఎంపిక జరగాల్సి ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక క్రమశిక్షణ గల పార్టీ అని అందుకే రాజంపేట లో ఆరు మండలాల టిడిపి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడం చాలా సంతోషమని అన్నారు. పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన మండల అధ్యక్షులు మరియు క్లస్టర్ కో క్లస్టర్ ఇన్చార్జులు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , యువ నాయకులు ఐటి అండ్ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ,రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో కలసికట్టుగా పనిచేసే రాజంపేట నియోజకవర్గంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అందరం ఒక తాటిపై నిలబడి తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడేలా సైనికుల్లాగా పనిచేస్తామని అలాగే కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించి వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

## 54 వ ఉచిత వైద్య శిబిరం

**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 19 ప్రభాత వార్త:**



ప్రతి నెల మూడవ ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్ హాస్పిటల్ నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి,డాక్టర్ హరిత తెలిపారు . ఆదివారం 54వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 44 మంది రోగులను ఉచితంగా పరీక్షించి, వీరిలో 21 మందికి ఉచితంగా ఇ.సి.జి మరియు 8 మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు ఇచ్చారు.డాక్టర్ హరిత 33 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

## ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం

**కడప కార్పొరేషన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**





దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏ ను విడుదల చేసి డిమాండ్స్ పరిష్కరిస్తాన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిమాండ్స్ కోసం ప్రభుత్వంతో చర్చించి ఒప్పించిన రాష్ట్ర అధ్యక్షులు అల పర్తి విద్యా సాగర్, ప్రధాన కార్యదర్శి డి వి రమణలకు జేసిన జిల్లా అధ్యక్షులు బి శ్రనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి పి నిత్య పూజయ్యలు ధన్యవాదాలు తెలిపారు. 60 రోజుల్లో హెల్త్ కార్డుల కోసం కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్ మరియు ఏపీ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం కడప ఎన్జీవో కార్యాలయంలో వారు మాట్లాడుతూ పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం, చైల్డ్ కేర్ లీవ్‌పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు. హెల్త్ కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని రూ.50,000 నుంచి రూ.1,00,000కి పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమయ్యేలా చూడటం, వైద్య సేవల సీలింగ్‌ను 2 లక్షల నుండి ..5 లక్షల పైబడేలా పెంచడం, అలాగే ఆరోగ్యశ్రీ విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం,ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి పి నిత్య పూజయ్య, జిల్లా సహా అధ్యక్షులు టీ తిమ్మారెడ్డి, జిల్లా నాయకులు పద్మనాభరావు, వీరరెడ్డి, శ్రీనివాసులు యన్ జి జి వో నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ కమిటీ సభ్యులకు చేకూరనున్న ప్రయోజనాలు



**ప్రొద్దుటూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల కమిటీలలో ఉండే సభ్యులకు మాజీ సీఎం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా ఎన్నో ప్రయోజనాలు పొందే అవకాశం ఉందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్టీ కమిటీల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం వివిధ విభాగాల పార్టీ కమిటీల ద్వారా సభ్యులను నియమించుకొని రాష్ట్ర పార్టీ శాఖకు పంపవలసింది అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై ప్రేమ అభిమానం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్ల విశ్వాసమున్న ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసే వివిధ అనుబంధ సంఘాల కమిటీలలో పాలుపంచుకోవాలని ఆయన కోరారు. పూటలు ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయక తుంగలో తొక్కిన వైనాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత పెరిగిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ప్రజల తరపున పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో అధికారం చేపట్టే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఅని ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం మనకే కలుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి ఎద్దుల రాయపరెడ్డి ఆరవేటి సుబ్బయ్య కేకే కొండారెడ్డి మరియు ఆర్యవైశ్య ప్రముఖులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిఎంహెచ్ఓ ఆఫీస్ ముట్టడి జయప్రదం చేయండి

**పీలేరు అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



సభ్యసమాజం తలదించుకునేలా మైనర్ బాలికపై జరిగిన అమానవీయ దుర్ఘటనపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం, బాధితురాలికి రక్షణ మరియు ఆర్థిక సహాయం కల్పించడం, పీలేరు మాధవి హాస్పిటల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ అన్నమయ్య జిల్లా పీలేరులో ఇటీవల చోటుచేసుకున్న మైనర్ బాలికపై జరిగిన అమానవీయ దారుణ ఘటనపై మీ దృష్టికి తీసుకొస్తున్నాము. ఈ ఘటనలో మైనర్ బాలికను మోసం చేసి గర్భం రావడానికి కారణమైన వ్యక్తిపై, అదేవిధంగా ఆమెకు వైద్యం అందించిన పీలేరు పట్టణంలోని ఓ హాస్పిటల్ డాక్టర్‌పై కూడా కంభంవారిపల్లి పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో అత్యంత విచారకరమైన అంశం ఏమిటంటే బిడ్డ పుట్టిన అనంతరం డాక్టర్ ఆ బిడ్డను పోలీసు లేదా ఐసిడిఎస్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా. డాక్టర్ నిర్ణయానుసారం ఇతర వ్యక్తులకు అప్పగించడం జరిగింది. ఇది చట్టాలను స్పష్టంగా ఉల్లంఘించే చర్య. మైనర్ బాలికకు జరిగిన సంఘటనపై ఐసిడిఎస్ అధికారులు హాస్పిటల్కి చేరుకుని విచారణ జరపగా, బిడ్డను చివరికి డాక్టర్ ఇతరులకు ఆ మేడం జరిగింది విద్యార్థి సంఘాలు మరియు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ధర్నా చేస్తే ఆ బిడ్డని ఐసిడిఎస్ అధికారులకి అప్పగించడం జరిగింది. ఇలాంటి డాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంది.

## వడ్డెర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక





**రాయచోటి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

ఆదివారం కడప ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం సమావేశానికి జిల్లా నలుమూలల నుండి వందలాది వడ్డెర కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ పాలకొండయ్య మాట్లాడుతూ తాను కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో వేలాదిమంది వడ్డెరలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈరోజు కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని మండలాల నుండి తాలూకాలనుండి కార్యకర్తలను ఈ రోజు పిలిపించుకొని వారి సమక్షంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు వేణు ప్రొద్దుటూరు బాలుడు ఎర్రగుంట జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య మాట్లాడుతూ మన వారికి ఎవరికి అన్యాయం జరిగినా అందరూ ఐకమత్యంగా ఉండి ఎదుర్కోవాలన్నారు. ఈ సమావేశంలో ఇంకా జిల్లా సీనియర్ నాయకులు ఆర్ఎంపి సుబ్బరాయుడు అనేకమంది కార్యకర్తలు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఇష్టా రీతిలో టపాసుల ధరలు

### నివారించడంలో అధికారుల విఫలం.

**చిట్వేలి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

దీపావళి పండుగకు టపాసులు అమ్మడానికి చిట్వేలి గ్రామంలో 10 షాపులకు అనుమతి లభించింది. ఆదివారం నరక చతుర్థి సోమవారం దీపావళి కావడంతో టపాసులు అమ్మకాలు జోరందుకున్నాయి.కాగా టపాసులు రేటులను బహిరంగంగా ప్రకటించి విక్రయించవలసిన వ్యాపారులు ఎవరికి వారు దొరికినంత దోచుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. టపాసులు కొన్న వారికి బిల్లులు ఇవ్వకుండా తెల్ల కాగితంపై నాలుగింతల రెట్టింపు ధరలతో దొరికిన కాడికి వ్యాపారస్తులు దండుకున్నారని కొన్నవారు వాపోయారు. మధ్య తరగతి, సామాన్య ప్రజానీకానికి టపాసుల ధరలు ఆకాశాన్ని అంటడంతో నిరాశ తప్పలేదు. కాగా స్టాకు కొన్న ధరలను, అమ్ముతున్న ధరలను నిర్ణయించవలసిన అధికారులు తమకు ఏమీ తెలియదన్నట్లు వ్యవహరించడం వెనుక మతలబు ఏమిటని విమర్శలు వినబడ్డాయి. సామాజిక మాధ్యమాలలో కేజీ టపాసులు ధర 599 అన్న వీడియోలు జోరుగా కనిపిస్తున్నప్పటికీ చిట్వేలిలో మాత్రం ఇవన్నీ మాకు తెలియదు ఆదాయమే మా మార్గం అన్నట్లు వ్యాపారస్తులు వ్యవహరిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వినిపించాయి. సోమవారం కూడా పెద్ద ఎత్తున వ్యాపారం ఉంటుందని సంబంధిత అధికారులు ధరలను కట్టడి చేసి సామాన్యులకు మేలు చేయాలని పలువురు విజ్ఞప్తి చేశారు.



# విద్యార్థుల్లో సేవాస్ఫూర్తి పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

మైదుకూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీలో ఏడు రోజుల పాటు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆదివారం ఘనంగా ముగిసింది. శిబిరం చివరి రోజు వాలంటీర్లు కాలనీలో ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛదివాలి – శుభదివ్వాలి, క్రాకర్స్ వాడకం తగ్గిద్దాం – పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" వంటి నినాదాలతో ర్యాలీ సాగింది. ఇంటింటికీ వెళ్లి ఓటు హక్కు ప్రాముఖ్యత, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తరువాత కళాశాలలో జరిగిన ముగింపు సమావేశానికి యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్. వెంకటరామిరెడ్డి, డాక్టర్ రాజగోపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్, సీనియర్ అధ్యాపకులు సుబ్బరాయుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. పి.వి. కృష్ణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది డాక్టర్ మధుబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవి కళ్యాణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ విద్యార్థి దశలో సేవా గుణాన్ని అలవర్చుకుంటే క్రమశిక్షణ గల ఉత్తమ పౌరులుగా సమాజ నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. జీవితంలో సువర్ణావకాశమని, ప్రతి విద్యార్థి తప్పక సామాజిక సేవలో పాల్గొనాలని సూచించారు. యువతలో నాయకత్వ లక్షణాలు ఉండాలి. శిబిరంలో నేర్చుకున్న అంశాలను నిత్యజీవితంలో అమలు చేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలి. యువత దేశ భవిష్యత్తు, సామాజిక స్పృహ పెంపొందించడంలో దోహదపడతాయని తెలిపారు. ఏడు రోజుల శిబిరంలో మొక్కలు నాటడం, ఆరోగ్య అవగాహన, ఓటర్ ర్యాలీలు, స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు విద్యా



ర్థుల్లో సేవాస్ఫూర్తిని పెంచాయని, సేవ హి పరమో ధర్మః" ఎన్ఎస్ఎస్ సేవా స్ఫూర్తి చిరస్మరణీయం అని పేర్కొన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, కార్యదక్షత, నాయకత్వ లక్షణాలు యువతలో కీలక పాత్ర పోషిస్తుందని. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సౌభాగ్యలక్ష్మి, సుమలత, నవీన్ తదితరులు మాట్లాడుతూ, శిబిరం ద్వారా సమాజ సేవ, సామాజిక స్పృహ, నాయకత్వ నైపుణ్యాలను నేర్చుకున్నామని తెలిపారు. తమ కళాశాల విశ్వవిద్యాలయ స్థాయిలో ఉత్తమ కళాశాలగా గుర్తింపు పొందడం గర్వకారణమని పేర్కొన్నారు. చివరగా యూనివర్సిటీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య శాఖ ప్రతినిధులు, ఆశావర్కర్ కొండమ్మ, ఫారెస్ట్ శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలకు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. పి.వి. కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికేట్లు అందజేశారు.

# పేద రెడ్డి విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ చేయడం శుభ పరిణామం

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త :

ప్రతిభ గల పేద రెడ్డి విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేయడం ద్వారా వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసినట్లయిందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. ఆదివారం యర్రగుంట్ల రోడ్డులోని రెడ్ల కళ్యాణ మండపంలో రెడ్డి సేవాసంఘం 24వ వార్షికోత్సవం సందర్భంగా స్కాలర్ షిప్పుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికం విద్యకు అడ్డంకిగా మారకుండా, విద్యార్థులు ఎవరూ పేదరికం కారణంగా విద్యను మధ్యలో ఆపకుండా వుండాలని చాలావరకు కుల సంఘాలవారు సహాయం చేసేందుకు ముందుకు రావడం ఆనందకరమన్నారు. పేదరెడ్డి విద్యార్థుల కోసం రెడ్ల సేవా సంఘం ఈ విధంగా స్కాలర్షిప్ లు అందించే కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. అనంతరం రెడ్ల సేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగదస్తగిరిరెడ్డి మాట్లాడుతూ పేదరికమే ప్రామాణికంగా స్కాలర్షిప్ ల పంపిణీ నిర్వహించామని తెలిపారు. ప్రతిభ గల పేదరెడ్ల విద్యార్థులకు అనగా వాచ్మెన్ గా పనిచేసే వారి పిల్లలకు, రైతు కూలీల పిల్లలకు, ముఖ్యంగా తండ్రి లేని వారికి అధిక ప్రాధాన్యం ఇచ్చామని వివరించారు. రెడ్డి సేవ సంఘ ఉపాధ్యక్షుడు డి.రామిరెడ్డి మాట్లాడుతూ 116 మంది విద్యార్థులకు 16 లక్షల 5వేల రూపాయల (..16,5000) స్కాలర్షిప్లను విద్యార్థులకు నగదు రూపంలో అందజేశామన్నా




స్కాలర్షిప్ లు అందిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

రు. పాలిటెక్నిక్ విద్యార్థులకు 10వేలు, బీటెక్ విద్యార్థులకు 15వేలు, మెడిసిన్ విద్యార్థులకు 20వేల చొప్పున నగదు రూపంలో అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ళ నారాయణరెడ్డి, రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు ప్రముఖ కంటి వైద్య నిపుణులు వై.వి.రామమునిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు డాక్టర్ డి. రామిరెడ్డి, శెట్టిపల్లె రాంప్రసాద్రెడ్డి, విఐటి కర్నాటక యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కోగటం బాల వీరారెడ్డి, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ జి.రాజగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నవరం రాంమోహన్ రెడ్డి, ఎంపీటీసీ గురివిరెడ్డి, ఒంటెద్దు సుధాకర్ రెడ్డి, రెడ్డి సేవా సంఘం కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం

బద్వేలు అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త

దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం, 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్ మరియు ఏపీ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం, ముఖ్యమంత్రితో మరియు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ తో జరిగిన చర్చలు దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో జరగడం సంతోషదాయకమన్నారు. చైల్డ్ కేర్ లీవ్పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు. హెల్త్ కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని 50,000 నుండి 1,00,000కి పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాల్లో జమయ్యేలా చూడటం, వైద్య సేవల సీలింగ్ను రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల పైబడేలా పెంచడం, అలాగే ఆరోగ్యశ్రీ విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం ఇవన్నీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలుగా పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాలు, ఎన్జీవో హోమ్లను గతంలో మాదిరిగానే ప్రాపర్టీ టాక్స్ నుంచి మినహాయించడం, అలాగే చెల్లించవలసిన బకాయిలను రద్దు చేయడం కూడా హర్షణీయమని తెలిపారు. దీపావళికి ముందే ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని పట్టు



బట్టి, ఆ సమావేశాన్ని సాధించగలిగిన ఏపీ జేఏసీ అధ్యక్షులు శ్రీ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ, కు ఉద్యోగ సంఘాల తరఫున అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయడం, మిగతా అన్ని అంశాల పరిష్కారం కోసం విద్యాసాగర్, రమణల నాయకత్వంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మరియు ఏపీ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి సత్య కుమార్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, చీఫ్ సెక్రటరీ విజయానంద్లతో పాటు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు బద్వేల్ ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు టి. నరసింహారెడ్డి, కార్యదర్శి వి. శివరామిరెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి, డి. వి. రమణ, కడప జిల్లా అధ్యక్షులు జేఏసీ చైర్మెన్, బి. శ్రీనివాసులు, కార్యదర్శి, నిత్యపూజయ్య, మరియూ వారి కార్యవర్గ సభ్యుల పక్షాన, బద్వేల్ తాలూకా జేఏసీ పక్షాన, అభినందనలు తెలియజేశారు.

# ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం, 60 రోజుల్లో హెల్త్కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షనీయమని ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో తాలూకా యూనిట్ అధ్యక్షుడు కేజే రఘురాం రెడ్డి, సభ్యులు హర్ష వ్యక్తం చేశారు. దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం, ముఖ్యమంత్రి, గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ తో జరిగిన స్నేహపూర్వకమైన, హుందాతన చర్చలు దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో జరగడం సంతోషదాయకమన్నారు. చైల్డ్ కేర్ లీవ్పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు. హెల్త్ కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని 50,000 నుండి 1,00,000కి పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమయ్యేలా చూడటం, వైద్య సేవల సీలింగ్ను 2 లక్షల నుండి 5 లక్షల పైబడేలా పెంచడం, అలాగే ఆరోగ్యశ్రీ (ఇహెచ్చెస్) విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం ఇవన్నీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలుగా పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని పట్టుబట్టి, ఆ సమావేశాన్ని సాధించగలిగిన ఏపీ జేఏసీ




అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి. రమణకి ప్రొద్దుటూరు ఉద్యోగ సంఘాల తరఫున అభినందనలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల సాధనలో ఇది మొదటి అడుగు మాత్రమేనని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయాల నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రమోషన్స్, గురుకుల పాఠశాలలో ప్రభుత్వ రంగ సంస్థల వయోపరిమితి 60 నుంచి 62 పెంచడం, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత మరియు ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయడం, మిగతా అన్ని అంశాల పరిష్కారం కోసం విద్యాసాగర్, రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ యాదవ్ మరియు కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, నిత్య పూజయ్య నాయకత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యల మీద నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కేజీ రఘురాం రెడ్డి, కార్యదర్శి జే రామసుబ్బయ్య, సహ అధ్యక్షుడు సదాశివయ్య యాదవ్, ఉపాధ్యక్షులు శివ రామానుజ, జాయింట్ సెక్రెటరీ మహేశ్వరయ్య మరియు నాగార్జున పాల్గొన్నారు.

# పాత పెన్షన్ అమలుకోసం మంత్రి హామీ




ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :

2004 సెప్టెంబర్ ఒకటికి పూర్వం నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన అందరికీ మెమో 57 అమలు చేసి పాత పెన్షన్ త్వరలో అమలు చేసే విధంగా ముఖ్యమంత్రితో చర్చిస్తామని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారని ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఉండవల్లిలో సీఎం గృహంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో ఆయన మెమో 57 అమలు మీద ముఖ్యమంత్రికి వివరించి ముఖ్యమంత్రి చేత ప్రకటన ఇప్పించిన సందర్భంగా శ్రీరాముల పేటలోని ఒంటేరు ఉపాధ్యాయ సేవా సంఘంలో ఆదివారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్తో ఫోన్లో 2003 డీఎస్సీ ఫోరం సభ్యులతో మాట్లాడించారు. సత్యకుమార్ మాట్లాడుతూ ఈ అంశం మీద ముఖ్యమంత్రికి తెలిపిన తర్వాత సానుకూలంగా త్వరలో అమలు చేస్తామని పత్రికా ముఖముగా చెప్పడం జరిగిందని, అలానే మరో నెలలో దీనిమీద మంత్రివర్గ ఉపసంఘంతో చర్చిస్తాం అని ఆయన వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి, ఏపిసిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్సార్ వెంకట జనార్ధన రెడ్డి, 2003 డీఎస్సీ ఫోరం సభ్యులు రిజ్వాన్ అలీ, కురుకుటి సుధాకర్, సునీత, షరీఫ్, రామి రెడ్డి, చంద్రకళ, మహేశ్వర రెడ్డి, గురుస్వామి, పుల్లయ్య, గురు ప్రసాద్, బాల జోజప్ప, సంజీవరాయుడు, సంజీవ్ రెడ్డి, రామకృష్ణ, భాస్కర్రెడ్డి, దస్తగిరి, రిటైర్డ్ పిడి తిరుపాల్రెడ్డి, సుబ్బారెడ్డి, జహీర్ అబ్బాస్ పాల్గొన్నారు.

# క్రీడల్లో మంచి విజయాలను సొంతం చేసుకోవాలి

## జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారిణికీ ఆర్థిక సాయం

వేంపల్లె :అక్టోబర్ 19:(ప్రభాతవార్త)

క్రీడల్లో మంచి విజయాలను సొంతం చేసుకోవాలని, తమ తల్లిదండ్రుల కళలను సాకారం చేసేందుకు కృషి చేయాలని వైఎస్ఆర్సీపి యువనేత మారం శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం జాతీయ స్థాయి గోల్ షాట్ బాల్ పోటిలకు ఎంపిక విద్యార్థినికీ ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకీ చెందిన కాత్యాయని,



జాతీయస్థాయి పోటికీ ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున పాల్గొంటారని గోల్ షాట్ బాల్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రెడ్డి తెలిపారు. కాత్యాయని తండ్రి శ్రీనివాస్ లివర్ ఫెయిల్యూర్ తో మరణించారని, తల్లి లక్ష్మి కూలీ పని చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. కాత్యాయనికీ చిన్నప్పటి నుంచి క్రీడలపై మక్కువని, జాతీయ స్థాయి పోటిలకు వెళ్లేందుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని యువనేత మారం శ్రీకాంత్ రెడ్డి అందజేశారన్నారు. అలాగే భవిష్యత్ లో విద్యకు, క్రీడాభివృద్ధికీ తన వంతు సాయాన్ని అందిస్తామన్నారు. ఈనెల 29 నుంచి నవంబర్ 1వ తేది వరకు బీహార్ లోని బెగుసరాయ్లో ఈ పోటిలు జరగనున్నాయని వెల్లడించారు.

# ఆపదలో చేయూత నివ్వాలి




వేంపల్లె అక్టోబర్ 19 (ప్రభాత వార్త)

ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ చేయూత ఇవ్వాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వేంపల్లె మండల అధ్యక్షుడు డా.యోగశ్వరబాబు పిలుపునిచ్చారు. ఆదివారం మానవత సేవా సంస్థ సభ్యులతో కలిసి స్థానిక బాలిశెట్టి వీధికి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలిక షెహనాజ్ అనారోగ్య కారణాలతో బాధ పడుతుందన్నారు. బాలిక తండ్రి అకాల మరణాంతరం తల్లి సాధకున్ కూలీ పని చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. వీరికి ఆర్థిక సాయం అందించేందుకు మానవత ముందుకు వచ్చిందన్నారు. వైద్య ఖర్చులకు రూ.10 వేలు అందజేశామన్నారు. సామాజిక సేవ కేవలం డబ్బులు ఇవ్వడమే కాకుండా ప్రోత్సాహం, మనోధైర్యాన్ని కల్పించాలన్నారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న నిస్సహాయకులకు అండగా నిలుద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ బి.చక్రపాణిరెడ్డి, సభ్యులు డా.రంగయ్య, డా.రాజారాం, చలపతి, గురుప్రసాద్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పరం చేయడం శోచనీయం

## జీఓ 590ని ఉప సంహరించు కోవాలి




వేంపల్లె అక్టోబర్ 19(ప్రభాత వార్త)

ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం శోచనీయమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. ఆదివారం విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిలపక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ పరం ద్వారా వైద్య విద్యకు పేద విద్యార్థులు దూరం అవుతారన్నారు. అలాగే ఉచిత వైద్యానికి ప్రజలు దూరం అయ్యే అవకాశం ఉందన్నారు. ఆ వైద్య కళాశాలలకు ఆర్థిక సాయం చేసేందుకు నాబార్డు అంగికరించిన, ప్రభుత్వం వద్ద నిధులు లేవని చెప్పడం వాస్తవం కాదన్నారు. రాష్ట్ర బడ్జెట్ 3.22 లక్షల కోట్లు కాగా, అందులో ఆ పది వైద్య కళాశాలల పూర్తికీ రూ.6 వేల కోట్లు ఖర్చు పెట్టడం పెద్ద సమస్యే కాదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం విజ్ఞతతో ఆలోచించి జీఓ 590ని ఉప సంహరించు కోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ మంత్రి శోభనాద్రిశ్వరరావు, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు లక్ష్మణరావు, విశ్రాంత ఐఏఎస్ డా.పివి రమేష్, జై భీమ్ పార్టీ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్యార్మీ పండుగ వేడుకలు



ప్రొద్దుటూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని మట్టిమసీదు వీధిలో తెలుగు దేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు నూరి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా హజరత్ దస్తగిరి స్వామి గ్యా ర్మీ పండుగ నిర్వహించారు. ముందుగా తెలుగు దేశం పార్టీ నాయకులు నం ద్యాల రాఘవరెడ్డి, మెట్టుపల్లి రామచంద్రారెడ్డి లకు నూరి ఆధ్వర్యంలో ఫకీర్ ల మేళతాళాలతో మట్టీమసిద్ వీధిలో స్వాగతం పలికారు. హజరత్ దస్తగిరి స్వామి జెండా చెట్టు కు పూల చాదర్ కప్పి చదివింపులు గావించారు. అనం తరం పేద ప్రజలకు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ నూరి పిలుపు మేరకు దస్తగిరి స్వామి గ్యార్మీలో పాలుపంచుకోవడం సంతోషదాయకం అన్నారు. అందరికీ ఆ దేవదేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశిస్తున్నాను అని తెలిపారు. మైనారిటీ నాయకులు నూరి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి 25 వ వార్డు ప్రజలు తన ను తన కుటుంబ సభ్యులను ఆదరిస్తున్నారని వారి అభ్యున్నతి కోసం, వార్డు అభివృద్ధి తన శాయశక్తులా కృషి చేశానని, చేస్తానని తెలిపారు. శిధిలావస్థలో ఉన్న దర్గాను సొంత ఖర్చులతో నూతనంగా నిర్మించానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు వంగనూరు మురళీధర్ రెడ్డి, జిలాన్ బాషా, కమా ల్ బాషా, వెల్లాల మహమ్మద్ గౌస్, పోసా భాస్కర్, మైనారిటీ నాయకులు కుతుబుద్దీన్, జబీవుల్లా, ఖాజా మైనుద్దీన్, ఇస్మాయిల్, మాబుసేన్, ఖాజాపీర్, చోటు, జాఫర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 19, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి చుట్టూ ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. ఆదివారం ఉభయ దాతలైనా బళ్ళారి వాస్తవ్యులు మంజునాథ్ వారి ధర్మపత్ని యామిని, కుమార్తె తేజస్వని, కుమారుడు సుదీప్ ,మరియు భక్తుల మధ్య, రథోత్సవంను నిర్వహించాము, కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సమును భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ పూజారి, పూజారి మిథున్, సిబ్బంది గురు ప్రసాద్, చిన్న సుబ్బారాయుడు, భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.



# పరవళ్లు తొక్కుతున్న పించ నది

సుండుపల్లె, అక్టోబర్ 19, ప్రభాతవార్త :

మండలపరిధిలోని ముడుంపాడు గ్రామంలోని పంచా ప్రాజెక్టు కు ఎగువ కురిసిన వర్షానికి భారీగా వరద నీరు చేరడంతో ప్రాజెక్టు గేట్లుఎత్తడం జరిగిందని ఎఇఇ నాగేంద్రనాయక్ తెలియజేసారు. ఎస్సై శ్రీనివాసులు ప్రాజెక్టు ను సందర్శించి దిగువ ప్రాంతంలో



చుట్టు ప్రక్కల ప్రజలు పశువుల కాపారులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జిల్ల ఉత్తమ ఆదర్శ రైతు అమృనాయక్ ప్రజలు పాల్గొన్నారు.

# డీఎస్పీ సైకిల్పై వెళ్లి తనిఖీ చేసిన పోలీస్ స్టేషన్

నిమ్మనపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త

మదనపల్లి డిఎస్పి మహేంద్ర వినూత్న రీతిలో సైకిల్ పై ప్రయాణించి నిమ్మనపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ను చేశాడు. డి.ఎస్.పి మహేంద్ర సైకిల్పై వెళ్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడంపై పలువురు పోలీసులు, ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఈ సందర్భంగా డిఎస్పిని విచారించగా ప్రత్యేకంగా సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యంగానూ ఉంటామని తెలిపారు. అంతేకాకుండా సైకిల్ తొక్కుతున్న సేపు సరదాగా ఉంటుందని సంతోషాన్ని వ్యక్తపరిచాడు. డి.ఎస్.పి యూనిఫాంలో కాకుండా మఫ్టీలో సైకిల్ పై రావడంతో పలువురు భావోద్వానికి గురయ్యారు. ఏది ఏమైనా డీఎస్పీ హోదాలో ఉండి సైకిల్పై రావడం విశేషం.



# జిల్లా స్థాయిలో రోలర్ స్కేటింగ్ ఆటగాళ్లు



ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :

జిల్లా స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన స్కేటింగ్ పోటీలలో ప్రొద్దుటూరు రోలర్ స్కేటింగ్ క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. కడప పట్టణంలోని డిఎస్ఏ స్టేడియంలో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలు అసోసియేషన్ కార్యదర్శి ఇస్రాయిల్ ఆధ్వర్యంలో జరిగాయి. పోటీలకు ముఖ్య అతిథులుగా వ్యాయామ విభాగాధిపతి కె. రామ సుబ్బా రెడ్డి మరియు డిసడివో ఘౌస్ బాషా హాజరై క్రీడాకారులకు పతకాలను అందజేశారు. ఈ పోటీలలో ప్రొద్దుటూరు రోలర్ స్కేటింగ్ అకాడమీ క్రీడాకారులు మంచి ప్రతిభ చూపించారు. తరువాత ఎంపికైన క్రీడాకారులు కాకినాడలో జరగబోయే 37వ అంతర్జిల్లా రోలర్ స్కేటింగ్ పోటీలలో పాల్గొననున్నారు. విజయం సాధించిన క్రీడాకారులకు ప్రొద్దుటూరు రోలర్ స్కేటింగ్ అకాడమీలో అభినందన సభను నిర్వహించారు. ఇంతటి విజయాన్ని సాధించిన స్కేటింగ్ క్రీడాకారులను వారి తల్లిదండ్రులు, రోలర్ స్కేటింగ్ డైరెక్టర్ పి.వి.ఎస్. చరణ్ కుమార్ రెడ్డి మరియు కోచ్ కె. నాగేశ్వరరావు అభినందించారు.

**సాధించిన పతకాలు:** బంగారు పతకాలు – 15, వెండి పతకాలు – 10, రజత పతకాలు – 8, మొత్తం పతకాలు – 33, విజయం సాధించిన వారిలో మారుతి శ్రీరామ్, సాకేష్ రెడ్డి, రిఫా, సారా ఇర్ఫాన్, రోహన్, టోషిత్ ఆరిన్, యోధినీ రెడ్డి, దియా సింహ, మన్వి, ఫ్రేయా, వేద విశ్వాస్, యశ్వంత్ కుమార్, కుశాల్ అనురాగ్, కుందన్ అపురూపు, సాయి శశాంక్, శ్రీరామ్ రెడ్డి, భీమన్ రెడ్డి దేవాన్ష్ రెడ్డిలు ఉన్నారు.

# ఉర్దూ ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం

## జాతీయ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక

మదనపల్లె, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మదనపల్లి డివిజన్ నిమ్మనపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న టి.అబ్దుల్ నాదిర్షా వలి జాతీయ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. క్వామీ ఉర్దూ శిక్షక్ కర్మచారి సంఘ్ నేతృత్వంలో విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఈ పురస్కారానికి ఉపాధ్యాయులను ఎంపిక చేస్తారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు సంబంధించి వంద మంది ఉపాధ్యాయులను ఎంపిక చేస్తే అందులో మదనపల్లెకి చెందిన అబ్దుల్ నాదిర్షా వలి అవకాశం దక్కించుకోవడం విశేషం. ఈ నెల 26న డిల్లీలోని గాలిబ్ అకాడమీలో జరిగేది నేషనల్ ఉర్దూ టీచర్ అవార్డు పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం లో ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం అబ్దుల్ నాదిర్షా వలి మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, ఇదే స్ఫూర్తితో పనిచేసి విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని వెల్లడించారు. అదేవిధంగా జాతీయ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన అబ్దుల్ నాదిర్షా వలిని పలువురు ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

# 20న జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

కడప, అక్టోబరు 19, ప్రభాతవార్త:



ఈనెల 20వ తేదీ సోమవారం దీపావళి పండగ (ప్రభుత్వ సెలవు దినం) కావడంతో కడప నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జరగనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)ను రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావునా అర్జీదారులు సుదూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలతో జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు (ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

